06ATP17_06ATP17.qxd 17-01-2026 PM 10:48 Page 1



## జనసేన ఆధ్వర్యంలో అట్టహాసంగా కబడి పోటీలు



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్,జనవరి 17 ప్రభాతవార్త**

అనంతపురం రూరల్ మండలం ఏ.నారాయణపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జనసేన నగర కార్యదర్శులు వల్లం శెట్టి రమణ, లాల్ స్వామి రాయల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తుల కబడ్డీపోటీలనునిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టి సి వరుణ్ టాస్ వేసి, కూతకు వెళ్లి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ముందుగా ఆయన ఈ పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన 25 కబడి జట్ల కెప్టెన్లు, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. సంక్రాంతి పండుగ ఇంకా ముగియలేదని నారాయణపురంపంచాయతీలో ఆ సందడి ఇంకా కొనసాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎప్పుడు క్రీడలకు ప్రాధాన్యత ఉంటుందని, ఆ దిశగా జనసేన పార్టీ నగర కార్యదర్శులు వల్లంశెట్టి రమణ, లాల్ స్వామి రాయల్ లు ఇంత భారీ స్థాయిలో కబడ్డీ పోటీలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. విజేతలకు భారీ నగదు ప్రోత్సాహం అందిస్తుండడం పట్ల వరుణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పోటీలను జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, తెలుగుదేశం రాష్ట్ర కార్ దర్శి రాయల్ మురళి పర్యవేక్షించగా.. టీ.సి.వరుణ్ నారాయణపురం గ్రామ పెద్దలు, కూటమి నేతలు, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి పోటీలను వీక్షించారు. ఆదివారం కూడా ఈ పోటీలు కొనసాగుతాయని నిర్వాహకులు రమణ లాల్ స్వామి రాయల్ తెలిపారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు ఇండ్ల కిరణ్ కుమార్, సిద్ధూ జిల్లా సహాయ కార్యదర్శిలు అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర కార్యదర్శి లు సంపత్, నగర సహాయ కార్యదర్శి ఆకుల అశోక్, కార్యక్రమాల కమిటీ సభ్యుడు సంతోష్, వీర మహిళలు అనసూయ, దాసరి సరిత, శైలజ, మంజుల, శరణ్య, నారాయణపురం గ్రామ పెద్దలు బళ్లారి తిరుపతయ్య, పెండ్యాల వెంకటప్ప, ఎత్తు రాజుల ప్రసాద్, వల్లం శెట్టి నాగరాజు, బళ్లారి వెంకటేశు, కంట సతీష్, కంఠ సుధాకర్, మామిళ్ళ రాము, పూలశెట్టి నారాయణస్వామి, పూల శెట్టి గణేష్, పావురాల బాబు, యనముల నాగార్జున, చాకలి జగన్, శీ.ఆరిఫ్, అజయ్, సునీల్, బళ్ళారి తిలక్, మరియు నారాయణపురం గ్రామ యూత్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి జనసేన భరోసా



నవ్వాడ్ కు ఆర్థిక సాయం అందజేస్తున్న జనసేన నాయకులు

**కంబదూరు , జనవరి 17, ప్రభాతవార్త**

కంబదూరు మండల పరిధిలోని ఒబుగానిపల్లి గ్రామానికి చెందిన నవ్వాద్ ఇటీవల అనంతపురంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందారు. చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న కంబదూరు మండలం జనసేన పార్టీ నాయకులు స్పందించి మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. బాధిత కుటుంబానికి జనసేన నాయకులు రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు నవ్వాద్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఘటనను జనసేన పార్టీ ఉన్నత నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి, అవసరమైతే మరింత సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనూహ్య ప్రమాదంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ కుటుంబానికి అండగా నిలిచిన జనసేన నాయకులకు నవ్వాద్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల్లో పార్టీ తరఫున ఎప్పుడూ ముందుండి సహాయం అందిస్తామని ఈ సందర్భంగా జనసేన నాయకులు పేర్కొన్నారు.

## కోడగార్ల గుట్టలో కేబుల్ వైర్ చోరీరొళ్ల



బోరు నుంచి స్టార్టర్ వరకు కేబుల్ కట్ చేసిన దృశ్యం

**రొళ్ల, జనవరి,17 ప్రభాతవార్త**

మండలంలోని కోడగార్ల గుట్ట గ్రామంలో పంచాయతీ బోరుకు సంబంధించిన కేబుల్ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. శుక్రవారం ఈ దొంగతనం జరిగినట్లు గ్రామస్తులు గుర్తించారు.ప్రజల తాగునీటి అవసరాలను తీర్చే బోరుల వద్ద జరిగిన ఈ దొంగతనంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. స్థానిక అధికారులను పోలీసులు దొంగలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తిరుపతి కదిరిదేవరపల్లి ప్యాసింజర్ రైలు వేళల్లో మార్పు

**కంబదూరు, జనవరి 17 ప్రభాతవార్త**

కంబదూరు మండల పరిధిలోని కదిరిదేవరపల్లి రైల్వే స్టేషన్ నుంచి నడిచే తిరుపతి ,కదిరిదేవరపల్లి ప్యాసింజర్ రైలు వేళల్లో రైల్వే శాఖ అధికారులు స్వల్ప మార్పులు చేశారు. తాజా షెడ్యూల్ ప్రకారం ఈ రైలు ఇకపై స్టేషన్ నుంచి మధ్యాహ్నం 2:20 నిమిషాలకు బయలుదేరనుంది . ప్రయాణికులు కొత్త వేళలను గమనించి ప్రయాణం చేయాలని సూచించారు.రైలు వేళలు జనవరి 1 నుంచి అమలోకి వచ్చినట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ప్రయాణికులు రైలు ఎక్కే ముందు తాజా సమయ పట్టికను పరిశీలించుకోవాలని, అవసరమైతే రైల్వే విచారణ కేంద్రాలు, ఆన్ లైన్ ద్వారా నిర్ధారించుకోవాలని తెలిపారు.

## ఎన్టీఆర్ వర్ధంతికి తరలిరండి

**బ్రహ్మసముద్రం జనవరి 17 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు ఒక ప్రకటనలో తెలిపారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు ఉదయం 9:30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించనున్నట్లు తెలిపారు. కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, పార్టీ కమిటీ సభ్యులు అభిమానులు అందరూ అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## 19న మండల సర్వ సభ్య సమావేశం

**అగళి, జనవరి 17 ప్రభాతవార్త**

ఈ నెల 19వ తేది సోమవారం అగళి మండల ప్రజా పరిషత్ కకార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ గంగాధర్, ఏఓ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి రేణుకా కామరాజుతోపాటు జడ్పిటిసి ఉమేష్, సర్పంచులు, ఎంపిటిసిలు, అన్ని శాఖల అధికారులు హాజరు అవుతారని తెలిపారు. అధికారులు ఎలాంటి సెలవులకు పోకుండా తప్పనిసరిగా సర్వ సభ్య సమావేశానికి హాజరు కావాలన్నారు.

## ఎన్టీ రామారావు ఆశయాలు కొనసాగించడం మా బాధ్యత

### ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు



పోస్టర్లు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు తదితరులు

**రాయదుర్గం జనవరి 17 ప్రభాతవార్త**

స్వర్గీయ ఎన్టీ రామారావు ఆశయాలను కొనసాగించడం మా బాధ్యత అని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు నేడు ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని సీతారామాంజనేయ కళ్యాణమండపంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా శనివారం సాయంత్రం రక్తదాన శిబిరం ఏర్పాటును పరిశీలించి అనంతరం పోస్టర్లు విడుదల చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈనెల 18 ఆదివారం ఉదయం 09:00 గంటలకు, నుండి ప్రారంభించినట్లు రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను రక్షించవచ్చని కావున ప్రజలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి తెలుగుదేశం నాయకులు పసుపులేటి రాజు మండల కన్వీనర్ హనుమంతు డాక్టర్ చదివిరా తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు

## రక్తదాన శిబిరం విజయవంతం చేద్దాం



పాటిల్ మోహన్‌రెడ్డి

**డి.హిరెహాళ్ జనవరి 17 ప్రభాతవార్త**

రాయదుర్గం పట్టణంలో సీతా రామాంజనేయ కళ్యాణ మండపం నందు ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరం ను విజయవంతం చేయాలని మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం డి.హిరెహాళ్ మండల కన్వీనర్ ఒక ప్రకటన ద్వారా తెలియపరుస్తూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్య మంత్రి మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగ నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంకు మండలం నుండి యువకులు అధిక సంఖ్యలో తరలివచ్చి రక్తం దానంచేసి రక్తదాన శిబిరం ను విజయవంతం చేయాలని తెదేపా మండల కన్వీనర్ విజ్ఞప్తి చేశారు. ఈ రక్తదాన శిబిరం రాయదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్డు సీతా రామాంజనేయ కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేయడం జరుగుతుందని రక్త దాన శిబిరంలో యువతీ, యువకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులతో పాటు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని రక్తం దానం చేయాలని ఆయన విన్నవించారు. రక్తం దానం చేసేందుకు రిజిస్టర్ చేసుకున్న వారందరు తప్పకుండా రక్తదాన శిబిరంకు హాజరై రక్తం దానం చేయాలని ఆయన తెలిపారు.

## పరిశ్రమలో ప్రమాదం..కార్మికుడు దుర్మరణం

**డి.హిరెహాళ్ జనవరి 17 ప్రభాతవార్త**



మృతి చెందిన కార్మికుడు నరసింహులు (ఫైల్ ఫోటో)

రామాంజనేయ ఇస్పాత్ ప్రైవేట్ లిమిటెడ్ స్పాంజ్ ఐరన్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో డి.హిరెహాళ్ మండల కేంద్రం కు చెందిన కార్మికుడు నరసింహులు (45) దుర్మరణం పాలయ్యారు. స్థానికులు, తోటి కార్మికులు, పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. డి.హిరెహాళ్ మండల కేంద్రం కు చెందిన కార్మికుడు బొమ్మన హాళ్ మండలం పరిధిలోని రామాంజనేయ ఇస్పాత్ ప్రైవేట్ లిమిటెడ్ స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీలో కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి యథావిధిగా ఫ్యాక్టరీలో విధులకు హాజరయ్యాడు. విధుల్లో భాగంగా శనివారం వేకువ జామున రన్నింగ్లో ఉన్న కన్వేయర్ బెల్ట్ తెగి అతనికి వేగంగా తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. పోలీసుల విచారణలో మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. మృతి చెందిన కార్మికుడు స్పాంజ్ ఐరన్ పరిశ్రమలో దినకూలిగా పనిచేస్తున్నాడని మృతుడి భార్య లక్ష్మి తెలిపింది. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారని కుటుంబ పెద్దదిక్కు అర్థాంతరంగా మృతి చెందడంతో కుటుంబ పోషణ ఇక భారమేనని స్థానికులు, ఇతర కుటుంబ సభ్యులు వాపోయారు. స్పాంజ్ ఐరన్ పరిశ్రమ యజమానులు మృతుడి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కార్మికుడి మృతితో ఇటు గ్రామంలోను అటు పరిశ్రమలోని తోటి కార్మికల్లోనూ విషాదఛాయలు అలుముకున్నాయి.

## మత్స్యకారుల నూతన కమిటీ ఎంపిక



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

**వజ్రకరూర్ జనవరి 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయ ఆవరణలో శనివారంమత్స్యకారుల నూతన జిల్లా అధ్యక్షుడు జొన్నల పవన్ కుమార్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. సంప్రదాయ బెస్త కులస్తులను మత్స్యకార సంక్షేమ సమితి మండల నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. మత్స్యకారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి అవగాహన కల్పించారు. మత్స్యకారులు పార్టీలకు అతీతంగా, ఐకమత్యంగా ఉండాలన్నారు. అనంతరం మండల గౌరవ అధ్యక్షునిగా తోడేటి మల్లికార్జున, అధ్యక్షులుగా మందు గుండు మల్లికార్జున, ప్రధాన కార్యదర్శిగా బెస్త రమేష్, కార్యవర్గ సభ్యులుఎర్ర గుర్రప్ప గురుమూర్తి, సున్నపురాల శ్రీరాములు, దుద్దే సూర్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంక్షేమ సమితి సంఘం డివిజన్ ఇంచార్జ్ నారాయణమూర్తి మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం విజయవంతం చేయండి

### ఎన్టీఆర్ వర్ధంతికి తరలిరండి మండల కన్వీనర్ కాలువ సన్నన్న



**గుమ్మఘట్ట జనవరి 17 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టిఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నేడు ఘనంగా నిర్వహించనున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ కాలువ సన్నన్న ఒక ప్రకటనలో తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఉదయం 9:30 గంటలకు పట్టణంలోని బళ్ళారి రోడ్డు లో సీతారామకళ్యాణమండపం లో మెగా రక్తదాన శిబిరాన్ని కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించనున్నట్లు తెలిపారు. కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, పార్టీ కమిటీ సభ్యులు అభిమానులు అందరూ అధిక సంఖ్యలో హాజరై మెగా రక్తదాన శిబిరాన్ని మరియు వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## మద్యం మత్తులో ఇంటికి నిప్పు... బాలికకు తీవ్రగాయాలు

**గుత్తి, జనవరి 17 ప్రభాతవార్త**



బాలిక గాయపడిన దృశ్యం

సమీప బంధువులు, వరసకు సోదరులు అయ్యే ఇరువురు మద్యం మత్తులో పరస్పరం వాగ్వాదానికి దిగగా చివరకు ఇంటికి నిప్పు అంటించిన పరిస్థితి దాపురించింది. ఈ సంఘటనలో ఓ బాలిక తీవ్రంగా గాయపడింది. వివ రాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బేతాపల్లి గ్రామానికి చెందిన రామాంజనేయులు, శ్రీనివాసులు ఇరువురు మద్యం తాగారు. మద్యం మత్తులో వారు ఇరువురు గొడవపడ్డారు. ఈ నేపథ్యంలో రామాంజనేయులు ఓ తొండను శ్రీనివాసులుపై విసరగా అది కాస్త అతడి మెడపై గాయపరిచింది. మనసులో ఉంచుకున్న శ్రీనివాసులు రామాంజనేయులు ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు. గమనించిన భార్య అశ్విని కుమారుడు శివగంగులు బయటికి పరిగెత్తుకుని వచ్చారు. నిద్రలో ఉన్న లక్ష్మక్క (10) తీవ్రంగా గాయపడింది. గాయపడిన ఆమెను స్థానికంగా చికిత్స అనంతరం జిల్లా కేంద్రం తరలించారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.. కాగా ఈ సంఘటనపై నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిఐ రామారావుకు వినతిపత్రం అందచేశారు.

## బ్రహ్మోత్సవాల పోస్టర్ల విడుదల



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

**గుత్తి, జనవరి 17 ప్రభాతవార్త**

మండలంలో ప్రసిద్ధిగాంచిన తొండపాడు బొలికొండ శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని శనివారం ఆలయ ప్రాంగణంలో కెనరా బ్యాంక్ మేనేజర్ రవికుమార్, గుత్తి సిఐ రామారావులు పోస్టర్లు విడుదల చేశారు. ఈ నెల 26 నుండి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. కాగా రథోత్సవం ఫిబ్రవరి 1న జరుగనుంది. ఈ ఉత్సవాలకు పెద్దఎత్తున ప్రజలు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగస్వామిరెడ్డి, దేగ మద్దిలేటి, అర్చకులు రవికుమార్, నవీన్‌కుమార్, నిఖిల్, ఉదయ్, కుమార్, చేతన్, మురళి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జకినీమాత ఉత్సవాల పోస్టర్లు విడుదల



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

**గుత్తి, జనవరి 17 ప్రభాతవార్త**

అరెకటికల ఆరాధ్య దైవం జకినీమాత 23వ వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని ఆలయ అధ్యక్షులు మల్కారి ఆలూరు పిలుపునిచ్చారు. స్థానిక దేవస్థానంలో శనివారం పోస్టర్లు విడుదల చేశారు. 29 నుండి ఉత్సవాలు జరుగనున్నాయని ఆయన తెలిపారు. ఈ ఉత్సవాలకు కేంద్రమంత్రి వీరేంద్ర కుమార్, ఉజ్జయిని ఎంపి అనిల్ ఫిరోజియా, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, పలువురు రాష్ట్ర నేతలు హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సురేష్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, ఉపాధ్యక్షులు బాబురావు, గౌరవ అధ్యక్షులు సాయిబాబా, అశోక్ కళ్యాణకార్, సురేష్, అమర్నాథ్, భాగ్యబాయి, లక్ష్మీబాయి, పంకజలక్ష్మి, గౌరీబాయి, తదితరులు పాల్గొన్నారు.

## శివ, అయ్యప్ప మాల ధారణ స్వాములకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం.

**అనంతపురం రూరల్,జనవరి 17 ప్రభాతవార్త**

నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ డాక్టర్. ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో శివ, అయ్యప్ప మాలధరణ స్వాములకు దుప్పట్లు పంపిణీ చేశారు. ట్రస్ట్ సభ్యులు రమణ, సతీమణి అరుణ, కుమార్తె వైష్ణవి పుట్టినరోజుసందర్భంగా తడకలేరు వద్ద ఉన్న అశ్వర్థ నారాయణ స్వామి దేవాలయంలో ఎంపిక చేసుకున్నటువంటి శివ, అయ్యప్ప స్వాములకు 25 మందికి శనివారం దుప్పట్లు, టవళ్లతో పాటు వాటర్ బాటిల్ పళ్ళు దక్షిణ ఇచ్చి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈసందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ దేవుడి మాల ధరించి, దేవుడి సన్నిధిలో ఉంటూ చలికి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. దేవుడు మానవ రూపంలోనే సహాయం చేస్తాడన్న భావన అందరిలో రావాలన్నారు. ఆపదలోనూ అవసరంలోనూ ఉన్నవారికి సహాయం చేసిన వారే దేవుడు అవుతారన్న విషయాన్ని మన పురాణాలు తెలిపాయన్నారు. వీలున్న ప్రతి ఒక్కరూ అవసరంలోనూ ఆపదలోన ఉన్న పేదవారికి, దేవుడి ఆచరణలను పాటించే వారికి సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ధర్మకర్త, సంజీవరెడ్డి విద్యా వాలంటీరు మాజీ చైర్మన్ సోముగారి ప్రకాశ్ రెడ్డి మాజీ సర్పంచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామిను దర్శించుకున్న ట్రైనీ ఐపీఎస్

### -సన్మానించి తీర్థప్రసాదాలు అందించిన ఆలయ అర్చకులు



తల్లిదండ్రులతో కలిసి లక్ష్మీనరసింహస్వామిను దర్శించుకొంటున్న ట్రైనీ ఐపీఎస్ మణిదీప్

**ఉరవకొండ, జనవరి 17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామిను శనివారం ట్రైనీ ఐపీఎస్ మణిదీప్ దర్శించుకున్నారు. ఆయన తన తల్లిదండ్రులతో కలిసి ఆలయానికి చేరుకోగానే ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలో లక్ష్మీనరసింహస్వామిను దర్శించుకున్న ట్రైనీ ఐపీఎస్ మణిదీప్ కుటుంబం స్వామివారికి అర్చనలు చేయించగా అర్చకులు వారిని సన్మానించి తీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా పెన్నహోబిళ క్షేత్ర విశిష్టతను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఉరవకొండ యుపీఎస్ సీఐ మహానంది సిబ్బంది ఉన్నారు.

## 25న బూదగవి సూర్యనారాయణస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు

### -వాల్ పోస్టర్లను విడుదల చేసిన ఆలయ కమిటీ చైర్మెన్, సభ్యులు, గ్రామస్థులు



రథసప్తమి వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జనవరి 17 ప్రభాతవార్త**

ఉరవకొండ మండల పరిధిలోని బూదగవి గ్రామంలోగల రాష్ట్రంలోనే రెండవదిగా చెప్పబడే ప్రసిద్ధ సూర్యనారాయణస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం మాఘమాసం ఈనెల 24, 25 తేదీలు షష్టి, సప్తమి శని, ఆదివారాల్లో రథసప్తమి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని సూర్యనారాయణస్వామి ఆలయ కమిటీ చైర్మెన్ చత్రగుడి చిరంజీవి తెలిపారు. శనివారం ఆలయంలో అర్చకులు, కమిటీ సభ్యులు, గ్రామస్థులతో కలిసి రథసప్తమి వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24న షష్టి శనివారం మహాగణపతి పూజ, గంగపూజ, గోపూజ, నవగ్రహ ఆరాధన, కలశస్థాపన, ఏకావర్తి మహాగణపతి, నవగ్రహ, మృత్యుంజయ, మూలమంత్ర హోమాలు తదితర పూజలు జరుగుతాయన్నారు. 25న ఆదివారం సప్తమి ప్రాతంకాల షోడశోపచారపూజ, ఈశ్వరునికి మంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, అష్టోత్తర శత క్షీర కుంబాభిషేకం, సూర్యునికి మహాసౌర పూర్వక అరుణ రుద్రభిషేకం, మహా మంగళహారతి కార్యక్రమాలు అనంతరం ఛాయా ఉష సమేత సూర్యనారాయణస్వామి కళ్యాణోత్సవం జరుగుతుందన్నారు. మధ్యాన్నం నుంచి మహాగణపతి, నవగ్ర, మృత్యుంజయ, అయుష్య, రుద్రస్వాహాకార, మహాసౌర పూర్వక అరుణహోమం, దుర్గా సూక్త హోమం, మహా పూర్ణాహుతి జరుగుతుందన్నారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రకాష్‌స్వామి, కమిటీ సభ్యులు మహేంద్రగౌడ్, క్రిష్ణమోహన్, చత్రగుడి సుధాకర్, నాగభూషణ్‌స్వామి, వీరేష్‌స్వామి, రామస్వామి, భీమన్న, శివశంకర్, నాగరాజు, చక్రి, శీన తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీనరసింహస్వామి పల్లకీ ఉత్సవం



లక్ష్మీనరసింహస్వామి పల్లకీ ఉత్సవం దృశ్యం

**ఉరవకొండ, జనవరి 17 ప్రభాతవార్త**

జిల్లాలో ప్రసిద్ధ చెందిన ఉరవకొండ మండలం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం పుష్యమాసం చతుర్దశి శనివారం సాయంత్రం సాంప్రదాయం ప్రకారం లక్ష్మీనరసింహస్వామి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.యన్.తిరుమలరెడ్డి పర్యవేక్షణలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల ్లకీలో కొలువుదీరి ్గా ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు, పర్యాటకులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎన్‌టీఆర్ 30వ వర్ధంతి పురస్కరించుకుని

## రాయదుర్గంలో మెగా రక్తదాన శిబిరం

**కనేకల్ జనవరి 17 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మహనీయుడు స్వర్గీయ నందమూరి తారకరామారావావు (ఎన్‌టీఆర్) 30వ వర్ధంతిని పురస్కరించుకుని రాయదుర్గం పట్టణంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు కనేకల్ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏ. వన్నారెడ్డి తెలిపారు.ఈ రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం 18012026 (ఆదివారం) నాడు ఉదయం 9.00 గంటలకు రాయదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్డు, సీతా రామాంజినేయ కళ్యాణ మండపంలో ప్రారంభమవుతుందని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదానం ఒక మహత్తర సేవా కార్యక్రమమని, దీనివల్ల అనేకమంది ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. రాజకీయాలకు అతీతంగా యువతీ యువకులు సహా ప్రతి ఒక్కరూ ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ సేవా ఆశయాలను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్న నమ్మకం ఉందని ఆయన తెలిపారు.

## కిటకిటలాడిన ఉరవకొండ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం..!

### -ప్రయాణీకుల సంఖ్యకు తగ్గట్టు బస్సులులేక తోపులాటలు -సంక్రాంతి పండుగ ముగియడంతో బస్సుల్లో పెరిగిన రద్దీ



బస్సు ఎక్కే సమయంలో జరుగుతున్న రద్దీ దృశ్యం

**ఉరవకొండ, జనవరి 17 ప్రభాతవార్త**

ఉరవకొండ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం శనివారం ప్రయాణీకులతో కిటకిటలాడింది. ఉదయం మొదలు రాత్రి వరకూ ఒకే రద్దీ కొనసాగింది. ప్రయాణీకుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు లేకపోవడంతో ప్రయాణీకుల ఇబ్బందులు వర్ణణాతీతంగా మారాయి. సం క్రాంతి పండుగకు, ఉరవకొండలో జరిగిన చౌడేశ్వరి జ్యోతులకు సొంత ఊళ్లకు వచ్చిన వివిధ ప్రాంతాలకు చెందిన వారు, విద్యార్థులు సెలవులు ఆదివారంతో ముగుస్తుండటంతో ఊళ్ళకు వెళ్లేందు కు వందలాదిగా ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణానికి వచ్చి పడరాని పాట్లు పడాల్సి వచ్చింది. ముఖ్యంగా ఉరవకొండ నుండి అనంతపురానికి వెళ్లేందుకుగాను వందలాది మంది ప్రయాణీకులు అరకొరగా అందుబాటులో ఉన్న బస్సుల్లో ఎక్కేందుకు ప్రయత్నించిన సమయంలో తోపులాటలు చోటు చేసుకున్నాయి. పండుగ రద్దీకు ఉచిత ప్రయాణ సౌకర్యంతో గణనీయంగా పెరిగిన మహిళా ప్రయాణీకుల సంఖ్య తోడు కావడంతో బస్సులు ఎక్కేందుకు, దిగేందుకు ఫీట్లు చేయాల్సిన పరిస్థితులు కనిపించాయి. ఆర్టీసీ సంస్థ ప్రయాణీకుల సంఖ్యకు అనుగుణంగా ప్రధాన రూట్లలో బస్సు సర్వీసులను పెంచాలని ప్రయాణీకులు కోరుతున్నారు. కాగా ఆర్టీసీకు ఏమాత్రం తీసిపోదనట్టుగా ప్రైవేటు బస్సులు, క్యాబ్‌లు కిక్కిరిసి ప్రయాణీకులతో రాకపోకలు సాగించడం కనిపించింది. కాగా ఆదివారం కూడా ఇదే రద్దీ కొనసాగనుండగా ఆర్టీసీ అధికారులు ప్రధానమైన అనంతపురం, గుంతకల్లు, బళ్లారి రూట్లలో ప్రత్యేక సర్వీసులను నడుపుతుందో లేకపోతే మీ ఇబ్బందులేవో మీరే పడండంటూ వదిలేస్తుందో వేచి చూడాలి.

# ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలకు తరలిరండి

హాజరుకానున్న పరిటాలశ్రీరామ్



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీనాయకులు

**ధర్మవరంటౌన్, జనవరి 17 ప్రభాతవార్త**

నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలకు నియోజకర్గంలోని టీడీపీనాయకులకు, కార్యకర్తలకు, అనుబంధ సంఘాలనాయకులకు టీడీపీ నాయకులు పిలుపు నిచ్చారు. స్థానిక గాంధీనగర్ పార్టీకార్యాలయంలో ఏపీసీడ్స్ రాష్ట్రకార్పొరేషన్ డైరెక్టర్ కమతంకాటమయ్య, దూదేకులసంఘంరాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ రాళ్లపల్లిషరీఫ్, టీడీపీ నియోజవర్గ క్లస్టర్ ఇన్చార్జ్ చింతలపల్లిమహేశ్ చౌదరి,పట్టణ అధ్యక్షులు పరిశేసుధాకర్, నాయకులు నాగూర్ హుస్సేన్, పురుషోత్తంగౌడ్ లు మాట్లాడారు... ఆదివారం ఉదయం ఎన్టీఆర్ సర్కిల్లోని ఎన్టీఆర్ విగ్రహానికి నియోజకవర్గటీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ పూలమాల వేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. ముందుగా పార్టీ కార్యాలయం. నుంచి ర్యాలీగా ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకుని అక్కడ పూలమాల వేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. కావున నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, తెలుగుమహిళలు, అనుబంధసంఘాల నాయకులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింత పులుసుపెద్దన్న, పోతుకుంటలక్ష్మన్న, విజయసారధి,గొట్లూరుశీన, మేకల రామాంజి, వంట రమేష్,కేశగాళ్లశీన, అస్లాం. అత్తర్ రహీం, బీరే శ్రీనివాసులు, పోతుకుంటరమేశ్ కరెంటు ఆది, రేవాటిశీన, గోసలశ్రీరాములు సీబీఎన్ రామకృష్ణ, ఇర్షాద్ పాల్గొన్నారు. నేడు ఉచిత నాటక ప్రదర్శన: ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా ఆమహానాయకులను స్మరించుకుంటూ షాస్తాంకములు అనే ఉచిత నాటక ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని టీడీపీనాయకులు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి 7గంటలకు స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఉచిత నాటక ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ నాటకప్రదర్శన కార్యక్రమానికి రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్, నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్. జనసేన పార్టీరాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిలు హాజరవుతారన్నారు. కావున ప్రజలు, ఎన్డీఏ కూటమి పార్టీల కుటుంబసభ్యులందరూ హాజరు కావాలన్నారు.

# ఎస్ఐకి సన్మానం



సన్మానం చేస్తున్న దృశ్యం

**అమరాపురం జనవరి 17 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురం అంబేద్కర్ స్మృతి వనం నందు దళిత నాయకులు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.కె వలీభాషను శనివారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా స్మృతి వనం గౌరవాధ్యక్షుడు ఏ నారాయణప్ప, ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి, సీనియర్ నాయకులు పేలుబండ ప్రసాద్, ఉదుగురు ఆటో తిప్పయ్య, జీకే నరసింహమూర్తి, చెన్నప్ప, ఉప్పార్లపల్లి శివన్న, దేవరాజు, సిద్ధేష్, వీరాపురం సురేష్, రాజేష్, మరియు హేమావతి కృష్ణమూర్తితదితరులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ స్మృతి వనాన్ని భవిష్యత్తులో ఉమ్మడి జిల్లాలోని ఎక్కడ లేని విధంగా అభివృద్ధి చేసి విద్యార్థులకు జ్ఞాన బాండారాన్ని అందజేసే విధంగా కృషి చేయాలని అంబేద్కర్ స్మృతి వనం నాయకులకు ఎస్సై పిలుపునిచ్చారు.

# రేపటి నుంచి ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

**బత్తలపల్లి, జనవరి 17 ప్రభాతవార్త**

రేపటి నుంచి ఈ నెల 31వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు బత్తలపల్లి పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. శనివారం స్థానిక ఖిపశువైద్యశాలలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 19వ తేదీ నుంచి 31వ తేదీ వరకు అన్ని గ్రామాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశుపోషకులకు మరింత చేరువలో పశుసంవర్ధక సేవలు అందిస్తామన్నారు. ఆరోగ్య శిబిరాలతో పాటు అవగాహన సదస్సులు ఉంటాయన్నారు. ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తామన్నారు. గర్భకోశ వ్యాధులకు ఉచిత చికిత్సలు అందిస్తామన్నారు. ఉచిత పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు అందిస్తామన్నారు. శాస్త్రీయ పశు యాజమాన్యంపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కావున పశుపోషకులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఓంకారేశ్వరుని వార్షికోత్సవాన్ని విజయవంతం చేయండి

**బత్తలపల్లి, జనవరి17 ప్రభాతవార్త**

మండల కేంద్రం లోని శ్రీలలితా త్రిపుర సుందరీ సమేతా ఓంకారేశ్వరస్వామి ఆలయ ఏడవ వార్షికోత్సవం ఈనెల 20,21 తేదీలలో వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ శాశ్వత ధర్మకర్త కోటి సూర్యప్రకాష్ బాబు, జెడ్పీటీసీ కోటి సుధ తెలిపారు.శనివారం వారు మాట్లాడుతూ బత్తలపల్లిలోని ఓంకారేశ్వరుని ఆలయం నిర్మాణం పూర్తి చేసుకుని ప్రతిష్ట నిర్వహించి ఏడు సంవత్సరాలు కావడంతో ఏడవ వార్షికోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగా ఈనెల 20వ తేదీ మంగళవారం ఉదయం 6 గంటలకు గణపతిపూజ,గోపూజ, కలశారాధన,అగ్ని ప్రతిష్టాపన,గణపతి హోమం,సాయంకాలం వివిధ పూజా కార్యక్రమాలు,21న బుధవారం ఉదయం కలశారాధన,మహా పూర్ణాహుతి,కలశ ఉద్వాసన,మహా మంగళహారతి, తీర్థప్రసాదాలు,వేద ఆశీర్వచనం తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.కావున భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# ఎన్టీఆర్ వర్ధంతి సభను విజయవంతం చేయండి

**అగళి, జనవరి 17 ప్రభాతవార్త**

18వ తేది ఆదివారం దివంగత మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి తెలిపారు. ఈ కార్యక్రమం 18వ తేది ఉదయం 11 గంటలకు ఎన్టీఆర్ విగ్రహం వద్ద అగళి బస్టాండ్ ప్రాంతంలో నిర్వహిస్తున్నామని, ఈ వర్ధంతి కార్యక్రమానికి అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

# ఎన్టీఆర్ వర్ధంతికి విజయవంతం చేయండి

**రామగిరి, జనవరి 17 ప్రభాతవార్త**

టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు వర్ధంతి విజయవంతం చేయాలని మండల టిడిపి కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది. ఆదివారం ఉదయం రామగిరి టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి వేఏడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాలని కోరారు.

# రైతులు ఈ పంట నమోదు చేసుకోండి

- జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య.



వరి పంటపై సూచనలిస్తున్న జిల్లా అధికారి.

**గోరంట్ల నవంబర్ 17 ప్రభాతవార్త**

గోరంట్ల మండలం పరిధిలోని మండలపల్లి, పాలసముద్రం పంచాయతీ పరిధిలోని సాములపల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి క్రిష్టయ్య సందర్శించడం జరిగింది. ఇందులో బాగంగా మండల పల్లి రభీ ఈ పంట లో మండలంలోని రైతులు రబీలో వేసిన పంటలను తక్షణం రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా తొందరగా నమోదు చేసుకోవాలని తెలిపారు. రైతు సేవా సిబ్బంది ఇచ్చిన గడువులోపు ఈ పంట నమోదును పుర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. అనంతరం పాలసముద్రం లోని సాముల పల్లి రామాంజనేయులు, నారాయణప్ప అనే రైతుల వరిపంటను పరిశిలించి. చీడపీడల యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేస్తు యురియు వాడకాన్ని కి కావలసిన మోతాదులో మాత్రమే వాడుకోవాలని సూచించారు. మండలంలో రైతు సేవా కేంద్రాలలో విడతల వారిగా యూరియా ని అందు బాటులో ఉంచు తామని రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి. శ్రీ క్రిష్ణయ్య , మండల వ్యవసాయ అధికారి శంకర్ నాయక్ , వి ఏ ఏ సాయి కౌశిక్ , ఎంపీఈ ఓ సోమశేఖర్ మరియు తేజశ్విని మరిద రైతము రామాంజినేయులు, నారాయణప్ప, నారాయణరెడ్డి మరియు సురేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

# బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రాకారోత్సవం



శివపార్వతుల ప్రాకారోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, జనవరి 17 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరాలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారంప్రకారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మాసశివరాత్రిని పురస్కరించుకుని శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి అర్చకులు మహేష్‌స్వామి, రవిశర్మ, శంకరయ్యశర్మ, గిరిశర్మ, నందుస్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి ప్రదోష పూజలు, అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన, దశవిధ హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శివపార్వతుల ప్రాకారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, సిబ్బంది విజయ్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ



రోడ్డు భద్రత కరపత్రాలు అందచేస్తున్న సిఐ

**తాడిపత్రిఅర్బన్, జనవరి 17 ప్రభాతవార్త**

తాడిపత్రి మండలం సజ్జలదిన్నె క్రాస్‌లో రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి సిబ్బందితో కలిసి శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించారు. అలాగే ఉల్లంఘించిన వారికి రోడ్డు భద్రతకు సంబంధించిన సూచనల కరపత్రాలను పంపిణీ చేశారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన 8 మందిపై ఒక్కొక్కరికి 1035 రూపాయల చొప్పున జరిమానా విధించారు.

# ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీరంగనాథస్వామి

**తాడిపత్రిరూరల్, జనవరి 17 ప్రభాతవార్త**



శ్రీరంగనాథస్వామిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రి మండలం ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామి శనివారం ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథ స్వామికి అర్చకులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్రకుమార్‌శర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు ఆలూరుకోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ ఛైర్మన్ ఒగేటి రంగనాయకులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

# ఆర్టీసి డిపో మేనేజర్‌ను కలిసిన ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు

**తాడిపత్రిఅర్బన్, జనవరి 17 ప్రభాతవార్త**



డిపో మేనేజర్ మురళీధర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

తాడిపత్రి ఆర్టీసి డిపో మేనేజర్ మురళీధర్‌ను ఏపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పిఎం రామాంజనేయులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మురళీధర్‌ను రామాంజనేయులు శాలువా, పూలమాలతో సత్కరించారు. అనంతరం తాడిపత్రి ఆర్టీసి డిపో పరిసరాలు శుభ్రంగా ఉంచాలని తాగునీరు ఏర్పాటు చేయాలని ముఖ్యంగా ఆర్టీసి ప్రధాన ముఖద్వారమైన దారిలో అడ్డంగా పాతి వుంచిన కడ్డీలను తొలగించి వృద్ధులు వికలాంగులు మహిళలు చిన్నపిల్లలు బస్టాండ్‌లోకి వెళ్లి వచ్చేందుకు సౌకర్యంగా దారిని ఏర్పాటు చేయాలని డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇ.రవిబాబు ఎంఆర్‌పిఎస్ యల్లనూరు నాయకులు పూజారి నరసింహ, ఎంఈఎఫ్ సీనియర్ నాయకులు రాజా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పద్ధతిలో గ్రామ కమిటీల ఏర్పాటుతో పార్టీ బలోపేతం

- 2029 ఎన్నికల్లో జగన్ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలి
- జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్,పరిశీలకులు రమేష్ రెడ్డి,అబ్జర్వర్ మధుమతి





సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్,పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి

**పెనుకొండ జనవరి17 (ప్రభాతవార్త)**

పెనుకొండ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ, వార్డు స్థాయి కమిటీలు ప్రజాస్వాహితంగా ఏర్పాటు చేయడం జరిగిందని,కమిటీల నిర్మాణంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని శ్రీసత్యసాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు పెనుకొండ సమన్వయకర్త ఉషశ్రీచరణ్, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి, పెనుకొండ నియోజకవర్గం అబ్జర్వర్ మధుమతిరెడ్డి తెలిపారు. శనివారం పెనుకొండ పట్టణ సమీపంలోని జాతీయ రహదారి పక్కన వైఎస్ఆర్సిపి కార్యాలయం నిర్మాణం కానున్న ప్రాంగణంలో పెనుకొండ నియోజకవర్గంలో ఏర్పాటుచేసిన కమిటీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి వైఎస్ఆర్సిపి ఎంపీపీలు, జడ్పిటిసిలు,సర్పంచులు, ఎంపీటీసీలు,వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలకు, నూతనంగా ఏర్పాటుచేసిన గ్రామ,వార్డు కమిటీల సభ్యులకు మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ అందరూ సమన్వయంతో ఎలాంటి లోపాలు లేకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో గ్రామ కమిటీలను పటిష్టంగా, త్వరితగతిన ఏర్పాటు చేసేలా స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.ప్రతి స్థాయి నాయకులు,కార్యకర్తలు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అందరికీ సరైన స్థానం లభించేలా,గుర్తింపు పొందేలా, పార్టీకి గట్టి పునాది వేసి భవిష్యత్తు విజయాలకు మార్గం సుగమం చేసేలా కమిటీల నిర్మాణం చేపడదామని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే ముందే ఈ కమిటీలను పక్కాగా ఏర్పాటు చేసుకుంటే పరస్పర సమన్వయం మరింత మెరుగవడమే కాకుండా, ఏదైనా సమస్య ఎదురైనప్పుడు సమిష్టిగా పోరాడేందుకు ఎంతో అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. కమిటీల ఏర్పాటు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ సంపూర్ణ సహకారం అందించి ఈ పనిని త్వరగా పూర్తి చేయాలని,అలాగే ఈ టాస్క్‌ను పూర్తి చేయడంలో మన పెనుకొండ నియోజకవర్గం ముందుండాలని ఉషాశ్రీ చరణ్ ఆకాంక్షించారు.హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి మాట్లాడుతూ 2029లో వైఎస్ జగన్ అధికారంలోకి రావడం ఖాయమని,జగన్ 2.0లో కార్యకర్తలదే భవిష్యత్తు అని తెలిపారు.నియోజకవర్గం పరిశీలకురాలు మధుమతి రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చిన్నచిన్న అంతర్గత విభేదాలు ఉంటే వాటిని విడనాడి జగన్ అధికారంలోకి రావడం లక్ష్యంగా అందరూ పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ వజ్ర భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణం, గ్రామ,వార్డు కమిటీలు ఏర్పాటు, మహిళా, యువజన, రైతు, సోషల్ మీడియా, విద్యార్థి, ఎస్సీ, బీసీ విభాగాల ఏర్పాటులో రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల మందిని ఈ కమిటీలలో సభ్యులుగా చేర్చాలని లక్ష్యంతో పార్టీ పనిచేస్తుందని తెలిపారు, కమిటీలు గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి విభాగం నాయకులు పోగాకు రామచంద్ర, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్లు సుధాకర్ రెడ్డి,గజేంద్ర,తిమ్మయ్య, వెంకటేష్, నరసింహమూర్తి,పట్టణ కన్వీనర్ లు నరసింహులు,మేదర శంకర్,ఎంపీపీలు నాగమ్మ తిమ్మయ్య,సబితాప్రభాకర్, ప్రమీల నరసింహమూర్తి, వైసిపి నాయకులు చినమంతూరు రామచంద్ర రెడ్డి,మాజీ సింగల్ విండో ఛైర్‌పర్సన్‌లు సూర్య ప్రకాష్ రెడ్డి,లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ మండల కన్వీనర్లు నాగులూరు బాబు,వైసిపి నాయకులు నాగలూరు ప్రభాకర్ రెడ్డి, నాగులూర్ బాబు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఈశ్వర్ , కురుబవాండ్లపల్లి చెన్న కేసులు,కొండంపల్లి గోపాల్ రెడ్డి,మావుటూర్ సర్పంచ్ నాగరాజు,కౌన్సిలర్లు తయుబ్,శేషాద్రి, కలిపి శివరాజ్ పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి డి.ఎర్రిస్వామి చేసిన కృషి చిరస్మరణీయం

-ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనమిచ్చే ఘన నివాళి

-విద్యావేత్త, సామాజిక సేవకులు డి.ఎర్రిస్వామి సంస్మరణ సభలో వక్తలు

-హాజరైన బెంగళూరు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మెన్ దేవసహాయం



సంస్మరణ సభలో మాట్లాడుతున్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.హెచ్.బి.షాషావలి

**ఉరవకొండ, జనవరి 17 ప్రభాతవార్త**

ఉరవకొండ ప్రాంతంలో విద్యాభివృద్ధికి విద్యావేత్త డి.ఎర్రిస్వామి చేసిన కృషి చిరస్మరణీయమని వక్తలు కొనియాడారు. పట్టణానికి చెందిన విద్యావేత్త, విజయ ట్యుటోరియల్స్ అధినేత, ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ మాజీ సభ్యులు, విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాథాశ్రమం వ్యవస్థాపకులు, సామాజిక సేవకులు డి.ఎర్రిస్వామి సంస్మరణ సభ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పట్టణంలోని మహాత్మా డిగ్రీ కళాశాలలో శనివారం ఘనంగా జరిగింది. సంస్మరణ సభకు తమ్మినేని రాజశేఖర్ అధ్యక్షత వహించగా కర్నాటక రాష్ట్రం బెంగళూరు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మెన్ దేవ సహాయం, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.హెచ్.బి.షాషావలి, మాజీ ఎంపీపీ కె.జె.కుళ్లాయప్ప, టీడీపీ మండల అధ్యక్షులు ఎన్.విజయభ్కార్, కార్యదర్శి మోపిడి గోవిందు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.అశోక్‌కుమార్, ఇంద్రావతి మాజీ సర్పంచ్ యర్రగుంట్ల వెంకటేష్, టీడీపీ సీనియర్ నాయకులు యేళ్ల తిమ్మప్ప, ఉపాధ్యాయులు ఆర్.సత్యనారాయణ, విద్యావేత్త సోదరి ఖైరూన్‌బీ, అనాథాశ్రమ నిర్వాహకులు రాంబాబు తదితరులు హాజరయ్యారు. తొలుత డి.ఎర్రిస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ విద్యావేత్త డి.ఎర్రిస్వామి స్థాపించిన విజయ ట్యుటోరియల్స్‌లో చదువుకున్న వేలాది మంది నేడు ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారన్నారు. ఆయన ప్రతిఒక్కరూ చదువుకోవాలని అప్పుడే సమాజంలో మార్పు వస్తుందని నమ్మిన ఉన్నతమైన భావాలు కల్గిన వారన్నారు. నిజాన్ని నిర్భయంగా ఎక్కడైనా ఏ సందర్భంలోనైనా కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడే స్వభావం ఆయన సొంతమన్నారు. దైవభక్తి మెండుగా ఉన్న ఆయన పట్టణంలో విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాథాశ్రమాన్ని, ఆలయాలను నెలకొప్పి అనాథ వృద్ధులకు నేనున్నానంటూ సేవ చేస్తూ వచ్చారన్నారు. ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సభ్యులుగా రోగులకు మెరుగైన సేవలు అందేలా తనవంతు కృషి చేశారన్నారు. నాలుగైదేళ్లపాటు ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులకు నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించి అన్నదాతగా పేరొందారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం నిర్వాహకులైన పూర్వ విద్యార్థులు అన్నం గోపాల్, శ్రీనివాసగుప్త, చింతమాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎన్టీఆర్ 30వ వర్ధంతి

**కొత్తచెరువు జనవరి 17 ప్రభాతవార్త.**

పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు మండల కేంద్రంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో నిర్వహించబడునని కన్వీనర్ లు వలిపి శ్రీనివాసులు, రామకృష్ణ లు తెలిపారు ఈ కార్యముక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి , జిల్లా అధ్యక్షులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పుట్టపర్తి శాసనసభ్యులు శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తదితర ముఖ్య నేతలు పాల్గొనున్నారు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి నీ పురస్కరించుకొని కూరగాయల మార్కెట్ నందు ఆదివారం రాత్రి 9 గంటలకు ఉచిత పౌరాణిక నాటకం ప్రదర్శించబడును కాబట్టి మండల వ్యాప్తంగా ఉన్న తెదేపా నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు

# విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి

**తాడిపత్రిఅర్బన్, జనవరి 17 ప్రభాతవార్త**

తాడిపత్రి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన రామసుబ్బారెడ్డి (52) అనే వ్యక్తి విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు. వివరాలు ఇలా వున్నాయి. రామసుబ్బారెడ్డి తన పొలంలో స్టార్టర్ బాక్స్‌లో ఫ్యూస్ మార్చేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు.

మృతి చెందిన రామసుబ్బారెడ్డి →



# ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలకు తరలి రండి

**కళ్యాణదుర్గం జనవరి 17 ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధినేత తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచం నలుమూలల చాటిచెప్పిన దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వద్ద ఉన్న నిలువెత్తు ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే సురేంద్రబాబు ఉదయం 9 గంటలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తారని తెలిపారు. అనంతరం ప్రజావేదికలో ఎమ్మెల్యే వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

# పేకాట స్థావరాలపై మెరుపు దాడి..

నలుగురు వ్యక్తులు అరెస్టు చేసి కేసు నమోదు

**కొత్తచెరువు జనవరి 17 ప్రభాత వార్త**

శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ బాబు ఆదేశాల మేరకు శనివారం రాబడిన సమాచారం మేరకు కొత్తచెరువు సీఐ మారుతి శంకర్ తమ సిబ్బందితో సివిల్ డ్రెస్ (మారు వేషం) లో కొత్తచెరువు మండల పరిధిలోని మరకుంట పల్లి గ్రామ శివారులో ఒక మామిడి తోటలో 8 మంది వ్యక్తులు గ్యాంబ్లింగ్ ఆడుతుండగా ఆ స్థావరంపై మెరుపు దాడి నిర్వహించి గా నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారు మిగతా నలుగురు పారిపోవడం జరిగింది దొరికిన వ్యక్తులు దగ్గర నుంచి 4800 రూపాయలు నగదు , 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని వారి పైన కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ జిఎం శంకర్ తెలిపారు

# వేళా పాళ లేక రైతులకు త్రీఫేస్ విద్యుత్ సప్లై !

ఆవేదనలో మండల రైతులు

**అమరాపురం జనవరి 17 ప్రభాతవార్త**

మండలంలోని రైతులవ్యవసాయ బోర్లకు ప్రభుత్వం ఎనిమిది గంటల విద్యుత్తు సప్లై చేస్తామని ప్రకటిస్తున్న మండలంలో చిట్నడుకు మరియు వద్దనకుంట ఫీడర్ లలో వేళా పాళాలేక త్రీఫేస్ విద్యుత్ సప్లై వ్యవసాయ బోర్లకు సరఫరా అవుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అమరాపురం సబ్ స్టేషన్ నందు ఓవర్ లోడ్ కారణంగా రైతులు గత రెండు నెలలుగా ఇబ్బందులు పడుతున్నామని దీని ద్వారా పంట పొలాలతో పాటు వక్క, తమలపాకు తోటలు ఎండిపోయే పరిస్థితి నెలకొన్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి సమీపిస్తుండడంతో రైతుల్లో ఆందోళన నెలకొన్నది. ముఖ్యంగా ఎనిమిది గంటల విద్యుత్ సరఫరాను ఏ సమయంలో ఇస్తారో అది కూడా తెలియలేని పరిస్థితి నెలకొన్నట్లు సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని రైతులకు నిర్ణీత వేళలను ప్రకటించాలని కోరుచున్నారు. రైతుల యొక్క సమస్యలపై స్థానిక విద్యుత్ శాఖ అధికారి సిద్దేశ్వర దృష్టికి ప్రభాతవార్త తీసుకెళ్లగా అమరాపురం విద్యుత్ సబ్స్టేషన్ నందు ఓవర్ లోడ్ అధికంగా కావడంతో చిట్నడుకు, మద్దనకుంట ఫీడర్ల రైతులకుప్రత్యామ్నాయంగా సబ్ స్టేషన్లవలస సబ్ స్టేషన్ ద్వారా మద్దనకుంట ఫీడర్ కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసినట్లు ఆయన తెలిపారు. త్వరలో విద్యుత్ సరఫరాను అందిస్తామని తెలిపారు. రైతులకు ఎనిమిది గంటల పాటు వ్యవసాయ బోర్లకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

# నేడు అమరాపురంనకు టిడిపి శ్రేణులు తరలిరండి

**అమరాపురం జనవరి 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఆదివారం స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించనున్నట్లు ఈ వర్ధంతి వేడుకలకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండో అధ్యక్షులు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు తెలిపారు. మండల కేంద్రంలో ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసినట్లు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తరలిరావాలని పిలుపునిచ్చారు. హేమావతి పంచాయతీ గొల్లమారనపల్లి గ్రామంలో మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి హాజురవుతున్నట్లు మండల కన్వీనర్ కృష్ణమూర్తి తెలిపారు, ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అనుబంద నాయకులు డీలర్ సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు, ఆయా కట్టు చెరువు సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని వారు కోరారు.

# ఏడు మంది పేకాట రాయుళ్లు అరెస్ట్

**శెట్టూరు,జనవరి17 ప్రభాత వార్త**

యస్.ఐ.సుమన్‌కు రాబడినసమాచారం మేరకుశనివారం ఏడుగురు పేకాట రాయుళ్ళను అరెస్ట్ చేశారు. వివరాలిలా జిల్లాఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డిఎస్పీ రవిబాబు.సీఐ. నీలకంఠేశ్వర సూచనలు మేరకు మండలపరిధిలోని కరిడిపల్లి గ్రామ పొలాలలో శనివారం పేకాట ఆడుతున్న ఏడుమంది వ్యక్తులను యస్.ఐ.సుమన్ తన సిబ్బందితోపాటు పేకాట స్థావరం పై దాడి చేసి పేకాట ఆడుతున్న ఏడుమంది వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి రూ 15,560నగదు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు యస్.ఐ.సుమన్ తెలిపారు.

